

మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు, ప్రజలు

# తలసానిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- ప్రజల కోసమే ఆలోచించే నాయకుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్
- సనత్‌నగర్ రోడ్‌షోలో మంత్రి కేటీఆర్

బేగంపేట్ నవంబర్ 21: సీఎం కేసీఆర్ ప్రజల సంక్షేమం కోసం కొత్తగా ఏ పథకం ప్రవేశ పెట్టిన..ఆ స్కీం తమ సనత్‌నగర్ నియోజకవర్గంలో ప్రారంభించాలని అని కొట్లాడి పథకాలను, నిధులను తీసుకువచ్చే నాయకుడు తలసాని శ్రీనివాస్‌యాదవ్ అని భారీ మెజార్టీతో గెలిపించాలి అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కోరారు. మంగళవారం రాత్రి సనత్‌నగర్ నియోజకవర్గంలోని రాంగోపాల్‌పేట్ డివిజన్ మహంకాళి ఆలయం, సనత్‌నగర్‌లోని అమీర్‌పేట్ సత్యం థియేటర్ చౌరస్తాలలో మంత్రి కేటీఆర్, సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి రోడ్ షో పాల్గొన్నారు. టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దేవాలయం ప్రాంగణ సమీపంలో మంత్రులకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. సత్యం థియేటర్, మహంకాళి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వేదికల వద్ద కళాబృందాలు తమదైన శైలీలో నృత్యాలతో, పాటలతో విశేషంగా అలరించారు. పార్టీ కార్యకర్తలు భారీగా తరలి రావడంతో పరిసర ప్రాంతాలన్ని గులాబీ మయంగా మారాయి. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ...సనత్‌నగర్ నియోజకవర్గంలో మొట్టమొదటి సారిగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది దేశంలో నెంబర్‌వన్ స్కీం అని అలాంటి స్కీంను సనత్‌నగర్ నియోజకవర్గంలో పట్టుపట్టి ఇండ్ల నిర్మాణానికి కృషి చేసిన వ్యక్తి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దీంతో పాటు పేదల ఇబ్బందులను చూసి మల్టిపర్పస్ ఫంక్షన్‌హాల్స్, రిజర్వాయర్స్, మెట్ల బావి అభివృద్ధి సనత్‌నగర్‌లో వంద పడకల ఆసుపత్రి, లైబ్రరీలు, స్టేడియం ఇలా అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చి ప్రజలకు అందించారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పాటు పడే వ్యక్తి అన్నారు. తన సొంత పనులు పక్కన పెట్టి అన్నా అని వస్తే నేనున్నా అనే వ్యక్తి శ్రీనన్న అలాంటి వ్యక్తికి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కొలన్‌లక్ష్మి, హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్‌లు శేషుకుమారి, అరుణ గౌడ్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



సనత్‌నగర్ రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి,బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## తలసానికి మద్దతుగా ప్రచారం




న్యూబోయిగూడలోని అపార్ట్‌మెంట్‌లు, కాలనీలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కారు గుర్తుకే ఓటు వేసి మంత్రి తలసానిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అనితరెడ్డి, లావణ్య, నాగలక్షి, శోభారాణి, లక్ష్మి పాల్గొన్నారు. –బన్సీలాల్‌పేట్,నవంబర్ 21 :



బన్సీలాల్‌పేట్,నవంబర్ 21 : ఇంటింటి ప్రచారంలో భాగంగా బన్సీలాల్‌పేట్‌లో ఎన్నికల ఇన్‌చార్జి కృష్ణాగౌడ్, డివిజన్ కార్యదర్శి రాజేందర్, చాంద్ తదితరులు కారు గుర్తుకే ఓటేయాలని ప్రజలను కోరారు. మంత్రి తలసానిని గెలిపించాలని కోరారు.

బన్సీలాల్‌పేట్,నవంబర్ 21 : బన్సీలాల్‌పేట్‌లోని బండమైసమ్మనగర్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఇంటింటి ప్రచారంలో భాగంగా 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలని, సొంతింటి కల నెరవేర్చిన సీఎం కేసీఆర్, మంత్రి తలసానిలకు మద్దతు ఇవ్వాలని కోరారు.



పద్మారావునగర్‌లో మంత్రి తలసానికి మద్దతుగా బీఆర్ఎస్ ఇన్‌చార్జి పవన్‌కుమార్ గౌడ్, నాయకులు తలసాని మహేశ్ యాదవ్, లంకరాజు, అమృత, నరేందర్ తదితరులు ప్రచారం నిర్వహించారు. సనత్‌నగర్‌ను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. –బన్సీలాల్‌పేట్,నవంబర్ 21 :

## ఢిల్లీ నాయకుల మాటలు నమ్మొద్దు

అమీర్‌పేట్, నవంబర్ 21 : ఢిల్లీ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి సనత్‌నగర్ డివిజన్‌లోని 60 ఫీట్ రోడ్డు బతుకమ్మ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వడ్డె కరుణాకర్‌రెడ్డి, దాడి పరవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో వివిధ పక్షాలకు చెందిన దాదాపు 300 మంది యువకులు మంత్రి తలసాని సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫలహారం బండి మధు ముదిరాజ్, టీఎన్ఎస్ఎఫ్ నగర ఉపాధ్యక్షులు రాయికోడ్ శివకుమార్, నాయిని రవిరాజ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులకు మంత్రి తలసాని పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

## కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి



బేగంపేట్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావు

బేగంపేట్ నవంబర్ 21: 60 ఏండ్లుగా పాలించిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బేగంపేట్ దుస్థితిని మార్చలేకపోయారని కేవలం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేండ్ల కాలంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహాయ సహకారాలతో చరిత్రలో నిలిచిపోయే పనులు చేసి చూపించామని కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మంగళవారం బేగంపేట్ డివిజన్‌లో ప్రజా ఆశీర్వాద ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ క్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఆయనకు స్వాగతం పలికారు. దారి పొడవునా పార్టీ కార్యకర్తలు, అభిమానులు పూల మాలలు, గజ మాలలతో ఆయనకు స్వాగతం పలికారు.

**IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABAD**
O.S.No.3419 OF 2023
BETWEEN
Battu Bagya Lakshmi, W/o. Battu Gaja Raju BalaRaju, D/o. Battu Ramachandra Raju Aged: 42 years , R/o. H.No. 8-3-228/1009, Rahmath Nagar, Yosufguda, Hyderabad
... Plaintiff
And
1. Public At Large 2. The Branch Manager, A.P. Janatha Co- Operative Urban Bank Ltd., #43-44, Basement, Minerva Complex, SD Road, Secunderabad- 500003.
... Defendants
To,
Public at Large.
**SUIT SUMMONS THROUGH PUBLICATION**
Please take notice that, the above suit was filed by the plaintiff to declare her as the sole legal heir and as per the orders of the Hon'ble Vth Junior Civil Judge, at City Civil Court, Hyderabad, notices are sought to be served through substituted service by this paper publication to all concerned/Public at Large, please be informed that, the case is posted on 06-12-2023 before the Hon'ble court at 10.30.a.m on the said day any person having any interest or claim for the relief sought by the plaintiff may appear in person or through an advocate before the Hon'ble court.
**( BY THE ORDER OF THE HON'BLE COURT) From**
**Sd/-A.Tulsi Raj Gokul,**
Advocate
Siddhartha Apartments, S.K.Road, Ameerpet, Hyderabad. 500016
Ph.(0):040-40034060
Mob.9848231476 & 9052661476